పొరుగింటి కామమ్మ

త్రిపురనేని ప్రమీలకుమారి

అది నాకు మరీ చిన్నతనం.

మానాన్నగారికి వుద్యోగం బదిలీఅయి మేమంతా మద్రాసు వచ్చాము. వచ్చీరాగానే మా చదువు చెడిపోతుందని మానాన్నగారు నన్ను బడిలో చేర్పించారు. నేను బడికి వెళ్లివస్తున్నానేగానీ నాకు అంతా కొత్త. నాపక్కన కూర్చునే పద్మిని ఒక్కతే నన్ను పలుకరిస్తూ వుండేది.

ఎందుకనో గానీ మొదటినుంచీ మా మేష్టరుగారంటే నాకిష్టం వుండేదికాదు. ఎప్పుడూ రుసరుసమంటూ వుండేవారు. పిల్లలతో కలుపుగోలుతనంగా వుండే వారు కాదు. ఏదో లోకంలోనించి వూడిపడినట్లు వచ్చి పాఠంచెప్పి వెళ్లిపోయేవారు. పిల్లలెవరికీ ఆయనంటే యిష్టం వుండేదికాదు.

వొకరోజు నేను పాఠం చదువుకోకుండా బడికి వెళ్లాను. ఈ సంగతి నాముఖంమీద రాసినట్లు కనిపించిందో ఏమో ఎన్నడూ అడగని పంతులుగారు ఆరోజునే నన్ను ప్రశ్నలపై ప్రశ్నలు అడగటం మొదలుపెట్టారు. నేను వొక్క ప్రశ్నకూ జవాబు చెప్పలేకపోయాను. దానిమీద ఆయన నాచెవి మెలిపెట్టి దండించారు. అంతమంది పిల్లల్లో నన్ను అవమానపరచినందుకు నాకు చాలా కష్టం వేసి చాలాసేపు ఏడ్చాను. ఆయన నన్ను దండించి ఏమీ జరగనట్లుగా పాఠం ముగించుకొని వెళ్లిపోయారు. అది నాకు మరీ కష్టం కలిగించింది.

* * *

బడి విడిచిపెట్టగానే ఇంటికి బయలుదేరాను. ఇంకా నాకళ్ల వెంట నీళ్లుకారుతూనే వున్నాయి ఏదోఒక విధానప్రతీకారం చెయ్యాలని కోర్కె మనస్సులో సెలవేస్తూ వుంది. ఆసమయంలో పద్మిని పరుగెత్తుకొస్తూ వచ్చి నన్ను ఓదార్చింది. ఆపిల్ల ఓదార్చినకొద్దీ నాకు ఏడుపు ఎక్కువయింది. చివరికి ఆ పిల్ల "రేపు ఒకపని చెయ్యి, అతని రోగం కుదురుతుంది;" అన్నది.

"ఏమిటి?" అన్నాను.

"అతను క్లాసులోనికి రాగానే అతనికి వినిపించేటట్లు 'పొరిగింటి కామమ్మ'అను," అన్నది. 'పొరుగింటి కామమ్మ' అంటే రోగం కుదరటం ఎందుకో?

నేనుకారణం అడిగాను. కారణం ఆ పిల్లకీ తెలియదట. "కానీ ఈ మాట వినగానే ఆయన హడలిపోవటం తథ్యం," అన్నది. కోపం వచ్చినప్పుడల్లా పిల్లలు ఆలా చేస్తూ వుంటారని చెప్పింది. నాకు ఈపని బాగానే వున్నదనిపించింది. కష్టమయిన పనికూడా కాదు.

ఆమరునాడు కొంచం తొందరగా బడికివెళ్లి బోర్డుమీద సీమసున్నం ముక్కతో, "పొరుగింటి కామమ్మ" అని రాసి ఏమీ ఎరగనట్లు కూర్చున్నాను. పిల్లలు వొక్కొక్కరే వచ్చి బోర్డుమీద అక్షరాలు చూచి ఎవరికివారు కిక్కురు మనకుండా కూర్చున్నారు. ఇంతలో పంతులుగారు వొచ్చి మామూలుగానే పాఠం చెప్పటం మొదలుపెట్టారు. ఏదో రాయబోయి బోర్డుదగ్గరకు వెళ్లారు. చెపితే మీరు నమ్ముతారో లేదో గజగజావణికిపోయారు. కెవ్వున కేకవేసి పైపంచముఖంమీద కప్పుకొని క్లాసులోనించి పరుగెత్తుకెళ్లారు.

* * *

ఆయన వెళ్లిపోగానే పిల్లలంతా గొల్లుమన్నారు. నా చుట్టూ జేరి నన్ను మెచ్చుకొన్నారు. అతని రోగం బాగా కుదిర్చావన్నారు. నాకు చాలా సంతోషం వేసింది. మా పంతులుగారు ఆ దెబ్బతో నాలుగురోజులు బడికిరాలేదు. చివరకుఒకరోజుశల్యావస్థలోవచ్చారు. ఆయన్ని చూస్తే అప్పుడు నాకు కొంచం జాలివేసింది. ఆయనకు అంతబాధ ఎందుకో నాకప్పట్లో అర్థం కాలేదు.

* * *

కొన్నాళ్ళకు మేము వుండే యిల్లు మారవలసి వచ్చింది. ఆ కొత్తయిల్లు మా మేష్టరుగారింటి దగ్గరే ఆయింట్లోకి వెళ్ళిన తరువాత మా మేష్టరుగారి బాధకు కారణం నాకు తెలిసింది. కామమ్మ అనేపిల్ల మా పంతులుగారింటి పక్కయింట్లో వుండేదట. ఆ పిల్లా మా పంతులుగారూ ప్రేమించుకొన్నారట. వారిద్దరూ వివాహం చేసుకుందామని నిశ్చయించుకొన్నారట. కానీ, ఆపిల్ల తల్లిదండ్రులు అంగీకరించక ఆమెను బలాత్కారంగా వేరొకనికిచ్చి

మా అన్నయ్య బి. యిడి. చదువు

ఏ తెరువు లేకపోతే బడిపంతులు బెస్ట్ అన్నారు. అక్కడికి అదొక సులభమైన పని అన్నట్టు. కాని మా అన్నయ్య బి. యిడి. చదివే అవస్థ చూస్తే అసలు బడిపంతులు ఎట్లా అవడమా అనేది పెద్ద సమస్యగా కనపడింది.

మా అన్నయ్య బి కామ్. ప్యాసయి ఏవో కొన్ని చిన్నచిన్న ఉద్యోగాలు వెలిగించాడు. బ్రహ్మ చెప్పినదే వేదము; బుద్ధుడు చెప్పినదే నీతి అన్నట్టు—ఎవరు చెప్పిపెట్టారో కాని మా నాన్నగారు ఒకనాడు అమాంతంగా ఇంటికివచ్చి మా అన్నయ్యను బి. యిడి. చదివితే మాష్టరు ఉద్యోగం నుండి స్కూళ్ళ ఇనస్పెక్టరు కూడా అవచ్చని బలవంతంగా వాడిని బి. యిడి. లో చేర్పించారు. మొదటి లోజులలో చదువేమీ లేదుకాబట్టి మా అన్నయ్య మంచి హుషారుగా తిరిగేశాడు. కాని క్రమంగా పాఠాలు మొదలెట్టిన తరువాత వాడి అవస్థ చూస్తే నిజంగా నాకే చాలా జాలి వేసింది. ఎందుచేతంటే, వాడు చదివే చదువుకి చేయబోయే పనికి కొంచంకూడా సంబంధం కన్పించలేదు. పోనీ డిగ్రీకోసం ఏ చదువైతేనేం అంటారేమో—ఆ చదువైన కొద్దిగా పరిమితి అనేది ఉంటే ఇంత గొడవ లేకపోను. ఏవో రికార్డులలో అవసరమున్నవి లేనివి

వై. సరస్వతీ దేవి

కూడా ప్రతి బొమ్మ వెయ్యాలట. కాకిఈకలు, కోడిఈకలు, ఆకులు, పువ్వులు, లతలు, లేసులు—అవీ, ఇవీ అని లేదు—ఏవైనా సరే—ప్రతీది అమాంతంగా రికార్డు లోకి ఎక్కవలసిందే. ఇవన్నీ మీకెందుకురా అని అడిగితే, వాడికే కాదు ఆ మాస్టర్లకే తెలీదు అంటాడు మా అన్నయ్య.

పోనీ వాడి చదువేదో వాడు చూసుకుంటే నాకు ఈగాధ వ్రాయవలసిన అవసరమే లేకపోను. వాడికి మేం పదిమందీ ఏజంట్లుగా ఈఅర్థంలేని పనిచేసినా చాలలేదు. అందులో మా సంసారం కొద్దిగా పెద్దదేమో ఆమాత్రమైన జనం ఉన్నారు. లేని వాళ్ళ గతి ఏమైందో పెరుమాళ్ళకెరుక. బొమ్మలు, మేపులు వెయ్యడానికి వాడికి తిరుబడిలేక మా పెద్ద అన్నయ్యను దానికి ఏజెంటుగా చేశాడు. కాగితం పువ్వులు, అట బొమ్మలు చెయ్యడం, అల్లికలు అల్లడం మొదలైన పనులు నాకు అంటగట్టాడు. నూలువడకడం మా అమ్మకి అప్పగించాడు. ఇంక చిన్న తమ్ముళ్ళూ, చెల్లాయిల హడావుడి వేరే చెప్పనక్కర్లేదు. ఈకలు, బొమ్మలు, పోస్టు బిళ్ళలు మొదలైనవి ఎక్కడ కనపడినా సరే పట్టుకరమ్మనేవాడు. వాటి నన్నింటినీ వేరువేరుగా బొమ్మల పుస్తకాలలో అతికించడానికి ఇంకొకరిని పురమాయించాడు.

ఒకమారు మా యింటికి ఎవరో పెద్దమనిషి వచ్చారు. ఆయన చేతిలోని పుస్తకం మా తమ్ముళ్లు, చెల్లెళ్ల దృష్టిలో పడింది. ఆయన పుస్తకం కొంత చదివి బల్లమీద

వివాహం చేశారట. ఆమె ఈ ఎడబాటు సహించలేక ఆత్మహత్య చేసుకుందట. ఎంత ఘోరం!

నాకీసంగతి తలుచుకున్నప్పుడల్లా ఇప్పటికీ కళ్ళవెంట నీళ్లు తిరుగుతై. చిన్నతనంలో తెలియక ఎంతతప్పు చేసిందీ యిప్పుడు అర్థమవుతూవుంది. 'నేను చేసినతప్పుకు, మాష్టరుగారికి కలిగించినవేదనకు, ప్రాయశ్చిత్తం లేదు' అనిపిస్తుంది ఇప్పుడు.

అది నాకు చిన్నతనం. ★